GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 09-08-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# ట్రాఫిక్ చిక్కులు

**నాడు వ్యూహాత్మకం.. నేడు సమస్యాత్మకం**

**బీఆర్ఎస్ హయాంలో ఫ్లైఓవర్లతో ట్రాఫిక్‌కు చెక్**

**చిన్న సమస్యలు పరిష్కరించలేక చేతులెత్తేస్తున్న కాంగ్రెస్**

**సాగర్ రింగ్‌రోడ్డులో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్**

**క్షేత్ర స్థాయిలో సమస్యను గుర్తించలేకపోతున్న ఉన్నతాధికారులు**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సాగర్ చౌరస్తాలో నిర్మించిన ఫ్లైవోర్లతో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించిందని స్థానికులు మురిసిపోయారు. అయితే ఆ చౌరస్తాలో తరుచూ ఏదో ఒక పని జరుగుతుండడం, నిత్యం వాహనదారులు ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొక తప్పడం లేదు. బీఎన్‌రెడ్డి నుంచి సాగర్ చౌరస్తా వైపు వచ్చే వాహనదారులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆలయం సమీపం నుంచి చేపట్టిన పైపులైన్ పనులు నెలల తరబడి నత్తనడకన సాగుతున్నాయి. ఇక్కడ పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్నా, పనులు త్వరగా పూర్తి చేయాలనే ఆలోచన సంబంధిత శాఖ అధికారులు చేయకపోవడంతో అది వాహనదారులకు శాపంగా మారింది. ప్రధాన రోడ్లు, ప్రధాన జంక్షన్లలో ఏదైనా పనులు ప్రారంభించారంటే అక్కడ యుద్ధప్రతిపాదికన పనులు పూర్తి చేస్తుంటారు. కానీ ఇక్కడ అందుకు భిన్నంగా రోడ్డును మూసేసి పనులు నత్తనడకన నడుస్తున్నాయి. దీంతో ఆ రూట్‌లో వెళ్లే వాహనదారులు ప్రతి రోజూ గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోవాల్సి వస్తున్నది. ట్రాఫిక్ రద్దీ నుంచి బయటపడేందుకు కాలనీల్లో నుంచి వెళ్లేందుకు వాహనదారులు ప్రయత్నిస్తున్నారు.

మిగతా 2లో

## సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి: ఐఎన్టియుసి నాయకులు

**మందమర్రి టౌన్ ఆగస్టు 08 క్రైమ్ మిర్రర్:** మందమర్రి ఏరియా సింగరేణి సెక్యూరిటీ సంస్థలో ఉన్న పలు సమస్యలపై ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డా జనక్ ప్రసాద్ కి తెలియజేయగా వారి ఆదేశాల మేరకు ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య ఆధ్వర్యంలో సెక్యూరిటీ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి కి కేంద్ర కమిటీ జాయింట్ సెక్రెటరీ జగన్నాథ చారి వినతి పత్రం అందజేశారు. సెక్యూరిటీ ఆఫీసర్ సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సెక్యూరిటీ సంస్థలో ఉన్న సమస్యలను అతి త్వరలో పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్రటరీ జంగం శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ కె.ఆర్ సంపత్,అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ చంద్రగిరి మురళి, ఫిట్ కమిటీ సభ్యులు సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాలానగర్ సుమిత్రానగర్‌లో విషాదం...

**భర్తపై అనుమానాలు.. మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య**

**7 నెలల చిన్నారిని అత్త వద్దకు అప్పగించి ఉరివేసుకున్న మహిళ**


**కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన బాలానగర్ పోలీసులు**



**బాలానగర్, ఆగస్టు 08 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. భర్తపై అనుమానాలు, కుటుంబ సమస్యలతో మనస్తాపానికి గురైన ఓ వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా, మెదక్ మండలం మక్తా భూపతిపూర్‌కు చెందిన దొమ్మాట నవనీత (28)కు మల్లేశంతో వివాహమైంది. ఆమె భర్తతో కలిసి బాలానగర్ పరిధిలోని సుమిత్రానగర్‌లో అద్దె ఇంట్లో నివసిస్తోంది. వీరికి ఏడు నెలల కుమారుడు కృష్ణివ్ ఉన్నాడు. భర్త ఓ ప్రైవేటు బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. శనివారం ఉదయం సుమారు 8.30 గంటల సమయంలో నవనీత తన ఏడు నెలల కుమారుడిని అత్త వద్ద ఆడుకునేందుకు అప్పగించి

మిగతా 2లో

# కూకట్‌పల్లి అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి పనిచేయాలి



**కూకట్‌పల్లి, ఆగస్టు 08 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయంగా పోరాడదామని, ప్రస్తుతం కూకట్‌పల్లి అభివృద్ధి కోసం అందరం కలిసి పనిచేద్దామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు తాను కోరినట్లు తెలిపారు. కూకట్‌పల్లి వసంత్‌నగర్ డివిజన్‌లోని ఎస్ ఎం ఆర్, విశ్వంభర కాలనీల్లో నియోజకవర్గ నాయకులు మాకినేని యాక నారాయణ వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాదయాత్రకు బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పాదయాత్రలో కాలనీ వాసులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ కాలనీల్లో పర్యటిస్తూ ప్రజలను పేరుపేరునా పలకరించి, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతులు తదితర సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ జేఎన్టీయూ సమీపంలో స్కైవాక్, గోపాల్‌నగర్--మంజీరా రోడ్ అభివృద్ధి పనుల గురించి ప్రస్తావించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మైసమ్మ చెరువు, కాముని చెరువు, సున్నం చెరువు, ఐడియల్ చెరువులను హైడ్రా సహకారంతో ఆక్రమణల నుంచి విముక్తి కల్పించి, వాటిని అభివృద్ధి చేసి సుందరీకరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారంపై సిఎంసీ కమిషనర్ సృజన ని కలిసి చర్చించానని, సమస్యలపై ఆమె సానుకూలంగా స్పందించారని అన్నారు. వసంత్‌నగర్ ప్రాంత ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించిన యాక నారాయణ వినోద్ నిర్వాహకులను బండి రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల ప్రతినిధులు నాయకులు బోస్, కృష్ణమోహన్, రవి, దుర్గాప్రసాద్, ప్రభాకర్ రావు, రామసుబ్బారెడ్డి, మాధవరెడ్డి, పద్మారెడ్డి, మురళి, శివరామకృష్ణ, శ్రీనివాసరెడ్డి వసంతనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిలారు శ్రీనివాసబాబు, చావ శ్రీనివాస్, రంగమోహన్, సాయిబాబా చౌదరి, రమణ, సంధ్య, గోపాల్ చౌదరి, వాసు కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ సుమిత్రానగర్‌లో విషాదం...

మరో గదిలోకి వెళ్లింది. కొంతసేపటి తర్వాత ఆమె ఉరివేసుకున్న స్థితిలో కనిపించింది. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. భర్తపై అనుమానాలే కారణమా? ప్రాథమిక విచారణలో భాగంగా పోలీసులు కుటుంబ సభ్యులను విచారించగా.. నవనీత భర్త మద్యపానానికి అలవాటు పడినట్లు, అంతేకాకుండా మరో మహిళతో తన భర్తకు వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో ఆమె కొంతకాలంగా మనస్తాపానికి గురవుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో శనివారం ఆమె భర్త తన స్నేహితులతో కలిసి చీరాలకు వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. వెళ్లవద్దని నవనీత అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ ఆయన స్నేహితులతో కలిసి చీరాలకు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయంతో తీవ్ర మనస్తాపానికి గురైన నవనీత ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమికంగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనపై బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆత్మహత్యకు దారితీసిన పూర్తి కారణాలు, కుటుంబ పరిస్థితులు, ఇతర అంశాలపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి తదుపరి చర్యలు చేపట్టినట్లు సమాచారం. ఏడు నెలల పసిబిడ్డను తల్లి ఒడికి దూరం చేసిన ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

# ఐఎఫ్‌హెచ్ఈలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** హైదరాబాద్‌లోని దొంతన్‌పల్లిలో ఉన్న ఐసీఎఫ్ఏఐ ఉన్నత విద్యా సంస్థలో మహిళా అభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలోని సహస్ సహకారంతో పాటు ఐనా, కన్వర్జెన్స్, నజరియా సంస్థల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యా సంస్థలు, కార్యాలయాల్లో లైంగిక వేధింపులను అరికట్టడం, ప్రతి ఒక్కరికీ సురక్షితమైన, గౌరవప్రదమైన, సమానత్వంతో కూడిన వాతావరణాన్ని కల్పించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాలలోని అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రధాన వక్తగా అసియా షెర్వానీ పాల్గొని లైంగిక వేధింపుల నివారణలో అవగాహన ప్రాధాన్యతను వివరించారు. విద్యా సంస్థలు, ఉద్యోగ ప్రదేశాల్లో ప్రతి ఒక్కరి గౌరవం, మర్యాద, వ్యక్తిగత హక్కులను కాపాడాల్సిన అవసరాన్ని వివరించారు. చట్టపరమైన అంశాలపై న్యాయ సలహాదారు సూర్యకీర్తి డి. అవగాహన కల్పించారు. లైంగిక వేధింపులకు సంబంధించిన చట్టాలు, వ్యక్తుల హక్కులు, బాధ్యతలు, ఫిర్యాదు చేయాల్సిన విధానం, ఫిర్యాదుల పరిష్కారానికి అందుబాటులో ఉన్న మార్గాల గురించి వివరించారు. పోలీస్ కానిస్టేబుల్ నితిన్ కుమార్ ఆర్.డి. మాట్లాడుతూ.. లైంగిక వేధింపుల ఘటనలను ఎదుర్కోవడంలో పోలీసు వ్యవస్థ పాత్ర, బాధితులు సరైన సమయంలో ఫిర్యాదు చేయాల్సిన అవసరం, చట్టపరమైన సహాయం పొందే విధానాలపై వివరించారు. ఈ సందర్భంగా లైంగిక వేధింపుల నివారణ, ఫిర్యాదు, పరిష్కార విధానాలతో పాటు ప్రతి ఒక్కరూ తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాలని సూచించారు. గౌరవం, పరస్పర మర్యాదను పాటిస్తూ లైంగిక వేధింపుల పట్ల సున్నా సహన విధానాన్ని ప్రతి ఒక్కరూ అవలంబించాలని పిలుపునిచ్చారు. ఐసీఎఫ్ఏఐ ఉన్నత విద్యా సంస్థ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. విజయలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా సాధికారత, సమానత్వం, సురక్షితమైన క్యాంపస్ వాతావరణం కోసం పలు అవగాహన, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి సురక్షితమైన, సమగ్ర, లింగ సమానత్వంతో కూడిన వాతావరణాన్ని కల్పించేందుకు సంస్థ చేస్తున్న నిరంతర కృషికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది. మహిళా అభివృద్ధి కేంద్రం, సహస్, ఐనా, కన్వర్జెన్స్, నజరియా సంస్థల సమిష్టి కృషితో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. సురక్షితమైన, గౌరవప్రదమైన, సమానత్వంతో కూడిన విద్యా వాతావరణాన్ని నిర్మించడం ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని కార్యక్రమం ముగింపులో నిర్వాహకులు తెలిపారు.



# అక్రమ నిర్మాణాలపై డీసీ సమ్మయ్య మౌనం ఎందుకు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** అల్మాస్‌గూడ, గుర్రంగూడ ప్రధాన రహదారి విస్తరణకు రోడ్ మాస్టర్ ప్లాన్ ఉన్న విషయం అధికారులకు తెలిసినా, ఆ రహదారి పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న సమయంలో బడంగ్‌పేట్ సర్కిల్--16 డీసీ సమ్మయ్య ఎందుకు మౌనం వహిస్తున్నారని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ప్రశ్నించారు. భవిష్యత్‌లో రహదారి విస్తరణ చేయాల్సి ఉందని మాస్టర్ ప్లాన్‌లో స్పష్టంగా ఉన్నప్పుడు, రహదారి పరిధిలో కొత్త నిర్మాణాలు చేపట్టకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన అన్నారు. అయితే నిబంధనలను పక్కన పెట్టి నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. రోడ్డు విస్తరణ అవసరం ఉందని తెలిసినప్పటికీ, అలాంటి ప్రాంతాల్లో నిర్మాణాలకు అనుమతులు ఎలా వస్తున్నాయని, అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పుడు అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని, ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోకుండా మౌనం వహించడానికి కారణం ఏమిటని, ప్రజల భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన రోడ్ మాస్టర్ ప్లాన్‌ను అమలు చేయాల్సింది పోయి, ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాలను అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తే భవిష్యత్‌లో రహదారి విస్తరణకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని, అధికారుల నిర్లక్ష్యం కారణంగా రేపు రహదారి విస్తరణ చేపట్టాల్సి వస్తే ప్రజల ఇళ్లు, వ్యాపార సముదాయాలపై ప్రభావం పడే పరిస్థితి వస్తే దానికి బాధ్యత ఎవరిదని, ఇప్పటికైనా డీసీ సమ్మయ్య స్పందించి, మాస్టర్ ప్లాన్ పరిధిలో జరుగుతున్న నిర్మాణాలపై సమగ్రంగా విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం, మాస్టర్ ప్లాన్ ప్రకారం రహదారి విస్తరణకు అవసరమైన స్థలాన్ని పరిరక్షించడం అధికారుల బాధ్యత అని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# ట్రాఫిక్ చిక్కులు

కొన్ని రోజులు అక్కడ పైపులైన్ పనుల నిర్మాణం జరుగుతుంది. తరుచూ ట్రాఫిక్ పోలీసులు అక్కడ ట్రాఫిక్‌ను మళ్లించడం చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వాహనదారులు వాపోతున్నారు. అయితే ట్రాఫిక్ రద్దీలో చిక్కుకోకుండా ఉండేందుకు ముందస్తుగానే వాహనదారులకు అక్కడక్కడ ప్రత్యామ్నాయ రూట్లపై అవగాహన కల్పించేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉన్నా, కనీసం ఇలాంటి పనులు కూడా చేయడం లేదంటూ వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక వర్షాకాలం కావడంతో రోడ్ల పరిస్థితి మరింత దారుణంగా మారిపోయింది. గతంలో ఉన్న చిన్న చిన్న గుంతలను పూడ్చకపోవడంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో అవి పెద్దవిగా మారి వాహనదారులకు ఇబ్బందులు కల్గిస్తున్నాయి. ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించే అధికారులు మొద్దు నిద్రలో ఉండడం, క్షేత్ర స్థాయిలో ఉండే అధికారులు సైతం అదే విధంగా ముందుకెళ్తుండడంతో అది సామాన్యులకు ఇబ్బందులను సృష్టిస్తోంది.

# మార్కెట్ కమిటీ ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు




**శంకర్‌పల్లి, క్రైమ్ మిర్రర్:** శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలోని శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్ మాట్లాడుతూ.. అమ్మవారి కృప రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని, వ్యవసాయ మార్కెట్ కమిటీ మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ మంచి జరగాలని, వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవం...

**పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్...**

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి డివిజన్ ప్రశాంతి నగర్ లోని శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయి. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ అశోక్, అశోక్, మురుగేష్, శ్రీనివాస్, సత్తి కుమార్, గోపాల్, ప్రణీష్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజకుమార్, సుధాకర్ రెడ్డి, కృష్ణ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రోడ్డు సమస్య పై కాంగ్రెస్ నాయకుల పరిశీలన

**ప్రజల సమస్యను రాజకీయం చేసి మంత్రి సీతక్కపై బురద జల్లడం తగదు.**

**మండల పార్టీ అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు.**

**మా వీడియోను వక్రీకరించి ప్రచారం చేసిన వ్యక్తి క్షమాపణ చెప్పాలి.**

**గ్రామ ప్రజలు**



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని కొత్త మల్లూరు గ్రామంలో రోడ్ల దుస్థితిపై గ్రామ ప్రజలు రోడ్డుపై నాట్లు వేసి నిరసన తెలిపిన విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం కొత్త మల్లూరు గ్రామాన్ని సందర్శించారు.గ్రామంలో నెలకొన్న రోడ్ల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి,సంబంధిత రోడ్డు వివరాలను సేకరించి,సమస్యపై ప్రజలకు అందుబాటులో ఉన్న వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ములుగు జిల్లాతో పాటు మంగపేట మండల అభివృద్ధికి 51 కోట్లు కేటాయించి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. మండలంలో స్థానిక పాలకవర్గాలు లేని పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని పంచాయతీరాజ్ శాఖ ద్వారా పెద్దఎత్తున నిధులు కేటాయిస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రత్యేకంగా కొత్త మల్లూరు గ్రామానికే 40 లక్షల రూపాయలు కేటాయించి సిసి రోడ్ల నిర్మాణాలు ప్రారంభించారని తెలిపారు.ఏ గ్రామంలోనూ ఒక రోడ్డు కూడా అభివృద్ధికి నోచుకోకుండా ఉండకూడదని గ్రామాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో మంత్రి సీతక్క ముందుకు సాగుతున్నారని అన్నారు.ఇప్పటికే అనేక గ్రామాల్లో సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నారని కానీ గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుంటే జీర్ణించుకోలేని కొందరు బీఆర్ఎస్ నాయకులు ప్రజల సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటూ మంత్రి సీతక్కపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

**మా సమస్యను మాత్రమే వీడియో తీసాం**

తమ గ్రామంలో రోడ్ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతోనే తాము రోడ్డుపై నాట్లు వేసి నిరసన తెలిపామని గ్రామ ప్రజలు తెలిపారు.మా గ్రామ రోడ్డు సమస్యకు సంబంధించిన వీడియో మాత్రమే తీసి మా గ్రూపులో పెట్టామని మంత్రి సీతక్కని తప్పుగా ఉద్దేశించి ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని కాంగ్రెస్ పార్టీని కూడా విమర్శించలేదని అన్నారు.మా అనుమతి లేకుండా మా వీడియోను తీసుకుని ఎడిట్ చేసి వేరే విధంగా మార్చి మంత్రి సీతక్కని కించపరిచే విధంగా సీతక్క ఇలాకాలో అంటూ ప్రచారం చేయడం సరైంది కాదని అన్నారు.తమ వీడియోను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తి వెంటనే గ్రామ ప్రజలకు,మంత్రి సీతక్కకి క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య,మండల యూత్ అధ్యక్షుడు బాడిష ఆదినారాయణ,శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన చైర్మన్ యర్రంగారి సురేష్,శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ పూజారి సమ్మయ్య,జిల్లా మత్స్య పారిశ్రామిక ప్రధాన కార్యదర్శి బట్ట రామారావు,శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన డైరెక్టర్ బోడ బౌరయ్య,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు జంగం భానుచందర్,మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూతిలకంటి రాజు,యూత్ ప్రధాన కార్యదర్శి బిలపాటి నరేష్,యూత్ కార్యదర్శి పాయం సతీష్,యూత్ ప్రచార కార్యదర్శి మూగల చంటి,మండల యూత్ సోషల్ మీడియా ఇంచార్జ్ భూక్యా కుమార్,గ్రామ కమిటీ అధ్యక్షులు మాటూరి నరసింహారావు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో మొక్కలు నాటిన మాజీ కార్పొరేటర్ పవన్ కుమార్

**క్రైమ్ మిర్రర్,ఎల్బీనగర్,ఆగస్ట్ 08;** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కొత్తపేట డివిజన్ పరిధిలోని సత్యనగర్ కాలనీలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ పాల్గొని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాలనీల్లో పచ్చదనం పెంపొందించడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు.మొక్క నాటడం మన బాధ్యత మొక్కను సంరక్షించడం మన కర్తవ్యం అనే సందేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్, అర్బికల్చర్ సూపర్‌వైజర్ అజయ్ కుమార్,



కౌన్సిల్ మెంబర్ కాట విజయ గౌడ్, డివిజన్ ఉపాధ్యక్షులు శివరాజ్ పాటిల్, తిరుమల, నాగు, సుధాకర్, దిలీప్ కుమార్, ధీరజ్, శ్రీధర్, నటరాజు, రవీందర్, కోటగిరి శ్రీనివాసరావు, రవి చారి, నరేష్‌తో పాటు సత్యనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన ఎమ్మెల్యే కాలే యాదయ్యకు ఘన స్వాగతం

**శంకర్‌పల్లి, క్రైమ్ మిర్రర్:** అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు శంకర్‌పల్లి మున్సిపల్, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో



విమానాశ్రయానికి చేరుకుని ఎమ్మెల్యే కాలే యాదయ్యకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతూ నినాదాలు చేశారు.అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకుని తిరిగి వచ్చిన ఎమ్మెల్యే కాలే యాదయ్యను కలిసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# స్ట్రామ్ వాటర్ లైన్ పనులను వేగవంతం చేయాలి

**అధికారులకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆదేశం**

**క్రైమ్ మిర్రర్,ఎల్‌బీనగర్,ఆగస్టు 8:** ఎస్ఎన్‌డీపీ (స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) పనుల్లో భాగంగా సాగర్ రింగ్ రోడ్డు వద్ద చేపడుతున్న స్ట్రామ్ వాటర్ లైన్ పనులను ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఆయన, నిర్మాణ పనుల కారణంగా ప్రస్తుతం చేపట్టిన ట్రాఫిక్ మళ్లింపుల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను మరింత వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సాగర్ రింగ్ రోడ్డు వద్ద నిర్మిస్తున్న స్ట్రామ్ వాటర్ లైన్‌ను బైరామల్‌గూడ చెరువు వద్ద ఇప్పటికే నిర్మించిన స్ట్రామ్ వాటర్ డ్రెయిన్‌కు అనుసంధానం చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ పనులు సకాలంలో పూర్తయితే వర్షాకాలంలో వరద నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలు కాలనీలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత



సమయంలోగా పనులు పూర్తి చేయాలని సుధీర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రోహిణి, ఈఈ మాధవిలత, నాయకులు గండికోట శ్రీనాథ్, రవి ముదిరాజ్, చంద్రశేఖర్‌రెడ్డి, ముద్ద కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో రాధికా రెడ్డి, నిఖిల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్,ఎల్బీనగర్, ఆగస్టు 8:** కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం రెండు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సమాజంలోని నిరుపేదలు, వృద్ధులకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని సమితి అధ్యక్షుడు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ తెలిపారు.మహబూబ్‌నగర్‌కు చెందిన శ్రీమతి రాధికా రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పేద పిల్లల పాఠశాలలో ఉదయం అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు అల్పాహారం స్వీకరించారు. రాధికా రెడ్డి జన్మదినం సందర్భంగా విద్యార్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సమితి నిర్వాహకులు కూడా రాధికా రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా అమెరికాలో నివసిస్తున్న నిఖిల్ రెడ్డి సౌజన్యంతో వృద్ధాశ్రమంలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది వృద్ధులు




భోజనం స్వీకరించారు. సేవా కార్యక్రమానికి సహకరించిన నిఖిల్ రెడ్డికి వృద్ధులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు దాతలు, సేవాభిలాషులు ముందుకు రావాలని సమితి నిర్వాహకులు కోరారు. తమ జన్మదినాలు, ప్రత్యేక సందర్భాలను సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించాలనుకునే వారు 8106876999 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# సనాతన ధర్మం -- నిత్యకల్యాణం పచ్చతోరణం

**పురాతన శ్రీ అనంతపద్మనాభస్వామి ఆలయంలో అన్న సమర్పణ**

**శంకర్‌పల్లి, క్రైమ్ మిర్రర్:** శంకర్‌పల్లి మండలంలోని మహాలింగాపురం--లింగయ్యగూడెం పరిధిలో ఉన్న పురాతన శ్రీశ్రీశ్రీ అనంతపద్మనాభస్వామి ఆలయంలో నిర్వహించిన అన్న సమర్పణ కార్యక్రమంలో బీజేపీ ఎండోమెంట్ సెల్ ధార్మిక రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్ ఆర్. సతీష్ కుమార్ (నరేష్ కుమార్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భోజనాన్ని కూర్చొని తినడం మన



సనాతన సంప్రదాయంలో భాగమని, దీనివల్ల ఆరోగ్యపరమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయని తెలిపారు. అలాగే "నిత్యకల్యాణం పచ్చతోరణం" అనే సంప్రదాయానికి అనుగుణంగా ఆలయాన్ని మామిడి ఆకులతో అలంకరించాలని సూచిస్తూ, స్వయంగా మామిడి ఆకుల తోరణాలను కట్టించారు. చిన్నారులు కూడా మన సనాతన సంప్రదాయాలను పాటించేలా బొట్టు పెట్టుకోవడం, సంప్రదాయాలను గౌరవించడం వంటి విషయాలను వారికి వివరించారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాలింగాపురం బిజెపి సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ శ్రీ కృష్ణారెడ్డి , ఎన్ నరసింహారెడ్డి, ఆలయ పూజారి నర్సింలు, శివ ఫౌండేషన్ సభ్యులు సి నరసింహ రెడ్డి, మహిళా భక్తులు గ్రామస్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# మాంటిస్సోరి హైస్కూల్‌లో ఘనంగా బోనాల వేడుకలు

**మందమర్రి, ఆగస్టు 8 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను మందమర్రి పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థినులు తలపై బోనాలను ఎత్తుకొని పాఠశాల ప్రాంగణంలో సందడి చేశారు. బోనాల పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, డప్పుల మోతలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోలు శ్రీనివాస్ మాట్లాడుతూ.. చిన్నారులకు చిన్ననాటి నుంచే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడం ద్వారా వాటి పరిరక్షణకు బాటలు వేయవచ్చని పేర్కొన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విద్యార్థులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొని బోనాల వేడుకలను ఉత్సాహంగా తిలకించారు. కావాలంటే దీనికి ఈనాడు స్టైల్‌లో మరింత కచ్చితమైన హెడ్‌లైన్, సబ్‌హెడ్‌లైన్‌తో కూడా తయారు చేస్తాను.

# గౌతమ్ మోడల్ స్కూల్లో అంగరంగ వైభవంగా బోనాల సంబరాలు.

**క్రైమ్ మిర్రర్ (కోరుట్ల ఆగస్టు 8.):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ లో తెలంగాణలో అతి పెద్ద పండుగ అయిన బోనాల పండుగ శనివారం రోజున అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సాయినాథ్ బోనాల విశిష్టత గురించి, సంస్కృతి సంప్రదాయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శనలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకట నారాయణ, డైరెక్టర్ శ్రీకాంత్,పాఠశాల డీన్ రామదాసు, విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.








## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 196వ అన్నదాన కార్యక్రమం....

### హోప్ ఫౌండేషన్ పేటిందే సేవ చేయడానికి కొండ విజయ్ కుమార్....

**చందానగర్ క్రైమ్ మిర్రర్ :** అన్నదాన కార్యక్రమం శనివారం గంగారంలోని హోప్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో హోప్ సభ్యులతో పాటు చైర్మన్ కొండ విజయ్కుమార్ పాల్గొని ప్రజలకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ వారం అన్నదాన కార్యక్రమానికి సుమారు 3200 మంది పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా హోప్ చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ...తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహిస్తున్నామన్నారు. ఆకలితో ఉన్నవారికి కడుపునిండా అన్నం పెట్టి వారి ఆకలి తీర్చడలో తనకు ఎంతో సంతృప్తినిస్తుంది అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసాగిస్తానాని హోప్ ఫౌండేషన్ చైర్మన్ విజయ్ కుమార్ తెలిపారు... ఈ కార్యక్రమంలో హోప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డ్యూటీకి వెళ్లి అదృశ్యమైన కానిస్టేబుల్...



**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** గోపాలాపురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఏళ్ల లోకేష్ రెడ్డి (28) అదృశ్యమయ్యారు. ఏప్రిల్ 10, 2026 ఉదయం నుంచి ఆయన ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లోకేష్ రెడ్డి, ఏ. గోవర్ధన్ రెడ్డి కుమారుడు. ఆయన పోలీస్ కానిస్టేబుల్‌గా 2020 బ్యాచ్‌లో విధుల్లో చేరారు. గతంలో చత్రినాక పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన ఆయన ప్రస్తుతం గోపాలాపురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఖానామెట్ గ్రామంలోని ఇజ్జత్‌నగర్‌లో కుటుంబంతో కలిసి నివసిస్తున్నారు. ఏప్రిల్ 10న ఉదయం సుమారు 9 గంటలకు పోలీస్ యూనిఫాంలో డ్యూటీకి వెళ్తున్నానని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి బయలుదేరారు. అనంతరం తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు ఆయన మొబైల్ నంబర్లు 7095350801, 8712519269కు ఫోన్ చేయగా స్విచ్‌ఆఫ్‌గా ఉన్నాయి. స్నేహితులు, బంధువులు, సహచరులను సంప్రదించినప్పటికీ ఎలాంటి సమాచారం లభించకపోవడంతో లోకేష్ రెడ్డి తల్లి శ్రీమతి ఏళ్ల విజయ మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి ఆయన ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. లోకేష్ రెడ్డి ఆచూకీ లేదా ఆయనకు సంబంధించిన ఏదైనా సమాచారం తెలిసిన వారు వెంటనే మాదాపూర్ పోలీస్ స్టేషన్ సెల్ నంబర్ 8712663109, ఎస్‌హెచ్‌ఓ కే.వి. సుబ్బారావు, 8712663100, ఏఎస్‌ఐ పి. మనోహర్, 8712567299 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# అణగారిన వర్గాల హక్కుల కోసం..ఎమ్మార్పీఎస్ కార్యాచరణ

- కాటారం మండలంలో మూడు గ్రామ కమిటీలు ఏకగ్రీవం
- నూతన కమిటీలతో ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం : బెల్లంపల్లి సురేష్
- మంద కృష్ణ మాదిగ ఆదేశాలతో కమిటీల ఏర్పాటు
- సామాజిక మార్పు దిశగా ఎమ్మార్పీఎస్ అడుగులు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కాటారం మండలంలోని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీల నిర్మాణ ప్రక్రియను చేపడుతున్నట్లు కాటారం మండల ఇన్‌చార్జి బెల్లంపల్లి సురేష్ మాదిగ తెలిపారు. భవిష్యత్ తరాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సామాజిక, ఆర్థిక అసమానతలు, కుల వివక్షకు వ్యతిరేకంగా సామాజిక ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కాటారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన గ్రామ కమిటీలను ప్రకటించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ.. సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపేందుకు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో సామాజిక సమస్యలపై మరింత విస్తృతంగా ఉద్యమాలు నిర్వహించేందుకు గ్రామస్థాయి నుంచి కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్ తరాల కోసం సామాజిక ఉద్యమాలను నిర్మించుకుంటూ, సమాజానికి మేలు చేసే విధంగా ఎమ్మార్పీఎస్ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు. గ్రామాల్లో ప్రజలను చైతన్యపరిచి సామాజిక సమానత్వం, హక్కులు, ఆత్మగౌరవం కోసం కృషి చేయాలని నూతన కమిటీ సభ్యులకు సూచించారు.

**శంకరంపల్లి గ్రామ కమిటీ..!!**

శంకరంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా మడిపల్లి నరేష్, ఉపాధ్యక్షులుగా కోటపర్తి రాజకుమార్, కార్యదర్శిగా మడిపల్లి సంతోష్, ప్రధాన కార్యదర్శిగా మామిడి విష్ణు, కోశాధికారిగా ములుగురి అనిల్, ప్రచార కార్యదర్శిగా మడిపల్లి రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**గంగారం గ్రామ కమిటీ..!!**

గంగారం గ్రామ శాఖ గౌరవ అధ్యక్షులుగా సిపెల్లి పోచయ్య, అధ్యక్షులుగా మంథని వసంత్, ఉపాధ్యక్షులుగా శనిగరం రవీందర్, కార్యదర్శిగా కనకం నరేష్, ప్రధాన కార్యదర్శిగా కనకం రాకేష్, కోశాధికారిగా మంతెన సతీష్, ప్రచార కార్యదర్శిగా అంబాల బాపులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**దామరకుంట గ్రామ కమిటీ..!!**

దామరకుంట గ్రామ శాఖ గౌరవ అధ్యక్షులుగా కనుకుట్ల బొందయ్య, అధ్యక్షులుగా కనుకుట్ల సుదర్శన్, ఉపాధ్యక్షులుగా తోటపల్లి తిరుపతి, కార్యదర్శిగా జిల్లెల్ల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ ప్రభుదాస్, కోశాధికారిగా కనుకుట్ల మహేష్, ప్రచార కార్యదర్శిగా మంథని శ్రీనివాస్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తూ, సామాజిక సమస్యల పరిష్కారం కోసం ప్రజలతో కలిసి పనిచేస్తామని తెలిపారు. గ్రామస్థాయిలో సంఘటితంగా పనిచేస్తూ అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడటమే బిజెపి లక్ష్యం: డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి



**చండూర్,క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్రంలో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని, ఆ సమస్యల పరిష్కారం కోసం పోరాడటమే బిజెపి లక్ష్యమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే, స్థానిక శాసనసభ్యులు బిజెపి సర్పంచులకు, కౌన్సిలర్ లకు నిధులు మంజూరు చేయకపోవడం శోచనీయమని, తక్షణమే ప్రజా సమస్యల పరిష్కారం కోసం మునుగోడు శాసనసభ్యులు పనిచేయాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. చండూరు మున్సిపల్ కేంద్రంలోని భవాని ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగిన బిజెపి చండూరు మండల మరియు మున్సిపల్ కార్యవర్గ సమావేశంలో పార్టీ పతాకావిష్కరణ చేసిన అనంతరం జరిగిన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం ప్రతీ కార్యకర్త ప్రజా క్షేత్రంలో పనిచేసి, రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ కి రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ కార్యకర్తలు నూతనోత్సాహంతో పనిచేయాలని, మార్గనిర్దేశం చేశారు. మండలంలో ఉన్న విద్యాసమస్యలు, ప్రభుత్వ ఆసుపత్రి దుర్భర పరిస్థితి, త్రాగు,సాగునీటి సమస్యలు, పారిశుద్యం గ్రామాలలో రోడ్డు వ్యవస్థ, కాలనీలలో సిసి రోడ్లు, తదితర అనేక సమస్యలపై తీర్మానం ప్రవేశపెట్టి, వాటి పరిష్కారం కోసం పోరాటానికి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించారు. అనంతరం చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులను ఘనంగా సన్మానించారు. చేనేతలకు బిజెపి అండగా ఉంటుందని భరోసానిచ్చారు. మండల, మున్సిపల్ పార్టీల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు, భూతరాజు శ్రీహరి ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి, కర్నాటి ధనుంజయ, కోమటి వీరేశం, బొమ్మరబోయిన రాజుముదిరాజు, మండల ప్రభారి జక్కల రాజు, జిల్లా పార్టీ కార్యదర్శి వరికుప్పల గిరి, యువమోర్చ రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్, బిజెపి జిల్లా నాయకులు మిర్యాల వెంకటేశం, తిరందాసు కనకయ్య, నకిరెకంటి లింగస్వామి, అన్నెపర్తి యాదగిరి, మాదగోని వెంకన్న, సీనియర్ నాయకులు బొబ్బల మురళీ మనోహర్ రెడ్డి, మేకల సుదర్శన్ రెడ్డి, చిలుకూరి అశోక్, రావిరాల శ్రీను, సోమ నరసింహ, పేర్ల గణేష్, బొబ్బల శివ, దోటి కిరణ్, పార్టీ ప్రధాన కార్యదర్శులు పద్మనబోయిన శ్రీను, ఆవుల అశోక్, సోమ శంకర్, భూతరాజు స్వామి, దోటి శివకుమార్, సుగుణాచారి, ఉపసర్పంచ్ లు పల్లపు స్వామి, పెండెం ఉపేందర్, కర్నాటి శంకర్, చేనేత డైరెక్టర్లు తిరందాసు సుధాశ్రీను, చెరిపల్లి కృష్ణ, కోమటి ఓంకారం, తిరందాసు నరసింహ, బూత్ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లార్డ్స్ హై స్కూల్‌లో ఘనంగా స్కూల్ కౌన్సిల్ ఇండక్షన్ సెరిమనీ




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** జిల్లెలగూడ లార్డ్స్ హై స్కూల్‌లో నూతనంగా ఎన్నికైన స్కూల్ కౌన్సిల్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లా శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ సిద్ధాల శ్రీలత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యత, సమయపాలన అలవర్చుకోవాలని సూచించారు. కౌన్సిల్ సభ్యులు తమ పదవిని ఒక గౌరవంగా కాకుండా ఒక బాధ్యతగా భావించి, పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను గుర్తించి, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వైస్ చైర్మన్ బెర్లా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మంచి నాయకుడు అంటే ఇతరులను ఆదేశించేవాడు మాత్రమే కాదని, ఇతరులకు మార్గనిర్దేశం చేస్తూ, వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించేవాడని అన్నారు. నూతన కౌన్సిల్ సభ్యులు తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచి, పాఠశాలలో క్రమశిక్షణ, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించాలని సూచించారు. డైరెక్టర్ సిద్ధాల శ్రీలత మాట్లాడుతూ, స్కూల్ కౌన్సిల్ ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నిర్ణయ సామర్థ్యం, బాధ్యతాయుతమైన నాయకత్వం, సేవాభావం పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు తమ చదువుతో పాటు మంచి విలువలను అలవర్చుకుని సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కౌన్సిల్ సభ్యులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. అనంతరం నూతన కౌన్సిల్ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన సభ్యులు తమకు అప్పగించిన బాధ్యతలను నిజాయితీ, నిబద్ధతతో నిర్వహిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని నూతన స్కూల్ కౌన్సిల్ సభ్యులను అభినందించారు.

# బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**ఆత్మకూరు(ఎం),ఆగస్టు08/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలానికి బీసీ గురుకుల పాఠశాల మంజూరు చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని జూబ్లీహిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్లో వారి నివాసంలో కలిసి వినతి పత్రం అందించడం జరిగింది.ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సూచన మేరకు సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ త్వరలోనే బిసి సంక్షేమ శాఖ ద్వారా గురుకుల పాఠశాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి , మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందటి అనంతరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు ,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి, బీర్ల ఫౌండేషన్ ఇంచార్జ్ బత్తిని ఉప్పలయ్య గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్,వివిధ గ్రామాల సర్పంచులు సోలిపురం ఎల్లారెడ్డి,కోసన లక్ష్మీ కిష్టయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ పోతగాని మల్లేశం,సోషల్ మీడియా మండల కన్వీనర్ యెలగందుల మహేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్ గౌడ్,మండల కాంగ్రెస్ నాయకులు దొంతర బోయిన భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో మండల సమావేశం



**ఆత్మకూరు(ఎం),ఆగస్టు08/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల బాధ్యతలు నియామకం , మండల మోర్చాలని నియామకం గురించి చర్చ, తీరంగ యాత్ర గురించి సీనియర్ నాయకులు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ మండల సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శులుగా గోరుపెల్లి మల్లారెడ్డి , కోరే లక్ష్మణ్ , మండల ఉపాధ్యక్షులుగా పరకాల రాంబాబు,లోడ్ బద్రిలను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య ,జిల్లా కార్యవర్గ సభ్యులు బొబ్బల ఇంద్రారెడ్డి, భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య,పొడుగు వెంకటేశం,లోడి మణికాంత్, కప్పల బాలరాజు,బోయిన మచ్చగిరి,మెట్టు కృష్ణారెడ్డి, అంబోజు కృష్ణ,బిజెపి నాయకులు సూదగాని శ్రీహరి, బూడిది నరసింహ, బండి ఉప్పలయ్య,యాస శ్రీనివాసరెడ్డి, మేడి సాగర్ , గజ్జెలి మధు, బబ్బూరి శివలింగం,హరిబాబు,బీజేవైఎం నాయకులు పైల ప్రశాంత్, భాషబోయిన లింగయ్య,బుజ్జ పవన్,ఆకుల రవీందర్, బండారు సాయి,పొన్నగని సూర్య ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.



# సెక్యూరిటీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

**మందమర్రి ఆగస్టు 8( క్రైమ్ మిర్రర్):** మందమర్రి ఏరియా సెక్యూరిటీ విభాగంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ జాయింట్ సెక్రటరీ జగన్నాథ చారి ఏరియా సెక్యూరిటీ అధికారి వెంకటేశ్వరరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు, ఏరియా వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య సూచనలతో వినతిపత్రం సమర్పించారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తామని సెక్యూరిటీ అధికారి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్రటరీ జంగ శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ కె. ఆర్. సంపత్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ చంద్రగిరి మురళి, ఫిట్ కమిటీ సభ్యులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# బడిలో బోనాల సందడి!

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిన విద్యార్థులు**

**పోతురాజుల విన్యాసాలతో అలరించిన చిన్నారులు**

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** గోపన్‌పల్లి ఎన్టీఆర్‌నగర్‌లోని నియో శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని విద్యార్థులకు పరిచయం చేస్తూ నిర్వహించిన ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్, కరస్పాండెంట్ ఉమా, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు పసుపు, కుంకుమ, నైవేద్యాలతో బోనం సిద్ధం చేసి అమ్మవారికి సమర్పించారు. తెలంగాణ పండుగల విశిష్టత, బోనాల పండుగ ప్రాశస్త్యాన్ని విద్యార్థులు తమ ప్రసంగాల ద్వారా వివరించారు. సంప్రదాయ వేషధారణలో పోతురాజులుగా విద్యార్థులు చేసిన విన్యాసాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేసే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం పాఠశాల సిబ్బంది, విద్యార్థులు కలిసి విందులో పాల్గొని బోనాల వేడుకలను ముగించారు.





# లార్డ్స్ హై స్కూల్ ఘనంగా బోనాల వేడుకలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** జిల్లెల్లగూడలో లార్డ్స్ హై స్కూల్, ప్రాథమిక తరగతుల విద్యార్థుల ఆధ్వర్యంలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు వాటి విశిష్టతను తెలియజేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో అలంకరించుకుని, బోనాల పండుగకు సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలతో సందడి చేశారు. చిన్నారుల ఉత్సాహభరితమైన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్ల్లా శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, ప్రిన్సిపాల్ మరియన్ హాజరై విద్యార్థులను అభినందించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాధాన్యతను చిన్ననాటి నుంచే విద్యార్థులకు పరిచయం చేయడం ఎంతో అవసరమని, బోనాల పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని తెలిపారు. విద్యార్థుల ప్రదర్శనలను ఉపాధ్యాయులు ప్రశంసిస్తూ, కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరినీ అభినందించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాలనీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన నూతన కార్యవర్గం




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** జిల్లెలగూడ లోని శ్రీ సాయి నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు కాలనీ అధ్యక్షులు బొక్క రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డిని కలిసి కాలనీ సమస్యల గురించి వివరించి, మెయిన్ రోడ్ లోని డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులు మరియు రోడ్డు నిర్మాణం గురించి లేఖ ఇవ్వటం జరిగింది.

# బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బీర్ల అనిత పుట్టినరోజు వేడుకలు

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు08/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజు బీర్ల ఫౌండేషన్ మండల ఇంచార్జి బత్తిని ఉప్పలయ్య గౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ కార్యాలయం వద్ద బీర్ల ఫౌండేషన్ చైర్మన్ ఆలేరు ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో అనునిత్యం కష్టపడుతున్న పేదల పెన్నిధి బీర్ల అనిత పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పిఎసిఎస్ డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# నిలిచి గెలిస్తేనే ఘనత.. ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత: అడిషనల్ కలెక్టర్ గణేష్




**హన్మకొండ (క్రైమ్ మిర్రర్):** జీవితం ఎంతో విలువైనదని, ఎలాంటి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యలకు పాల్పడకుండా కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ గణేష్ పిలుపునిచ్చారు. వైఫల్యాలను చూసి కుంగిపోకుండా వాటిని అధిగమించి నిలిచి గెలిచినప్పుడే జీవితంలో నిజమైన ఘనత సాధించినట్టవుతుందని అన్నారు. శనివారం హన్మకొండలోని అడిషనల్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆత్మహత్యల నివారణ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లు, కరపత్రాలను అడిషనల్ కలెక్టర్ గణేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మహత్యల నివారణ కమిటీ, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థలు గత 20 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యల నివారణకు నిరంతరం కృషి చేయడం అభినందనీయమన్నారు. ఇప్పటివరకు 28 మంది జీవితాలను కాపాడటం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. ఇటీవల పోలీసు శాఖలో చోటుచేసుకుంటున్న ఆత్మహత్యలను దృష్టిలో పెట్టుకుని, రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలో పోలీసు సిబ్బందికి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం మంచి కార్యక్రమమని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కూడా పోలీసు సిబ్బందితో పాటు వివిధ వర్గాలకు విస్తృతంగా ఆత్మహత్యల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ఆత్మహత్యకు ప్రయత్నించే వ్యక్తుల పట్ల సమాజం సానుభూతితో, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని అన్నారు. వారికి మానసిక ధైర్యాన్ని అందించి, "నువ్వు ఒంటరివి కాదు.. మేమున్నాం" అనే భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కష్టాల్లో ఉన్న వ్యక్తికి తన ముందున్న అన్ని మార్గాలు మూసుకుపోయినట్లు అనిపించినప్పుడు ఆత్మహత్య ఆలోచన రావచ్చని, అలాంటి ప్రమాదకర సమయంలో అతనికి అండగా నిలిచి ధైర్యం చెప్పగలిగితే ఆ పరిస్థితి నుంచి బయటపడే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆత్మహత్యల నివారణ కమిటీ సభ్యులు రాంపెల్లి లింగమూర్తి మాట్లాడుతూ ఆత్మహత్య ఏ సమస్యకూ పరిష్కారం కాదని, జీవితంలో ఎదురయ్యే కష్టాలు, వైఫల్యాలు, ఒత్తిళ్లు తాత్కాలికమైనవేనని, వాటిని అధిగమించేందుకు కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజం బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆడేపు రాజేంద్రప్రసాద్, ఆత్మహత్యల నివారణ కమిటీ సభ్యులు, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చుక్క నీటినీ వృథా చేయొద్దు!

**రైతులకు నష్టం రాకుండా సమన్వయంతో పనిచేయాలి**

**తాగే నీటికే మొదటి ప్రాధాన్యం: కలెక్టర్ కుమార్ దీపక్**

**నేడే కడెం నుంచి సాగునీటి విడుదల: ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు**



**మంచిర్యాల ఆగస్టు 8 (క్రైమ్ మిర్రర్) :** ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గుతున్నందున అందుబాటులోని నీటిని పొదుపుగా వాడుకోవాలని, రైతులకు నష్టం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. శనివారం నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావుతో కలిసి వ్యవసాయ, నీటిపారుదల శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న నీటిలో మొదటి ప్రాధాన్యం తాగునీటికే ఇవ్వాలన్నారు. వర్షపాతం తగ్గనున్న నేపథ్యంలో తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలు, కూరగాయల సాగుపై రైతులకు గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నారు పోసిన రైతులకు ఇబ్బంది లేకుండా ఆదివారం ఉదయం కడెం రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు తెలిపారు. నీటి వృథాను అరికడుతూ అధికారులు రైతులకు 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. ఈ నెల 15 నుంచి నూతన చేయూత పింఛన్ల దరఖాస్తులు ప్రారంభమవుతాయని, అదే రోజు నుంచి నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి సురేఖ, నీటిపారుదల ఈఈ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన ఎమ్మెల్యే కాలే యాదయ్యకు ఘన స్వాగతం

**శంకర్పల్లి కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ బొల్లారం ప్రశాంత్ రెడ్డి**




**శంకర్‌పల్లి, క్రైమ్ మిర్రర్:** అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు శంకర్‌పల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లారం ప్రశాంత్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బొల్లారం ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే కాలే యాదయ్యకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతూ నినాదాలు చేశారు. అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన ఎమ్మెల్యే కాలే యాదయ్యకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# మాదిగ బోనాల సందడి.. భక్తి పారవశ్యం లో సంగారెడ్డి

**ఘనంగా మాదిగ బోనాల పండుగ.. భారీగా తరలివచ్చిన మహిళలు**

**జై జాంబవ.. జై మాదిగ నినాదాలతో బోనాల పండుగకు కొత్త ఊపు**

**మాదిగల ఐక్యతతో బోనాల పండుగ విజయవంతం**





**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, ఆగస్టు 8:** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మాదిగ బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలకు మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో తరలివచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో సంగారెడ్డి జిల్లా కేంద్రం పండుగ శోభను సంతరించుకుంది. మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలిరాగా, భక్తి గీతాలు, నృత్యాలు, కోలాటాలు, డప్పు చప్పుళ్లతో ఉత్సవ ప్రాంగణం సందడిగా మారింది. భక్తులు భక్తి పారవశ్యంలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మాదిగ బోనాల ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ రావు దేశ్‌పాండే, యువజన సంఘాల నాయకులు కూన వేణుగోపాల్ హాజరై ఉత్సవాల్లో పాల్గొన్నారు.

**మాదిగల ఐక్యతతో విజయవంతం:**

మాదిగ బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఐకమత్యంతో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉద్యోగులు, యువకులు, విద్యార్థులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మాదిగల ఐక్యతను భవిష్యత్తులోనూ కొనసాగించాలని వారు కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీకాంత్, అశ్వక్, కంది సర్పంచ్ చిన్న సాయి శ్రీరామ్, తాళ్లపల్లి మాజీ సర్పంచ్ ప్రవీణ్, మాదిగ బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు బంగారు కృష్ణ, గంగేరి శ్రీనివాస్, పోలీస్ రాంచందరయ్య, పి.మొగులయ్య, రిటైర్డ్ ఆర్మీ దశరత్, నర్సిములు, కసిని వాసు, గంగేరి శ్రీహరి, అనిల్, గౌతమ్, రామని అశోక్, మల్లేపల్లి శ్రీకాంత్, దేవరంపల్లి అశోక్, రామని అనిల్, సోషల్ ఫోరం వేణుగోపాల్, కాశపాక ఇమ్మయ్య, డప్పు అశోక్, విజయ్ కుమార్, మందుల నాగరాజు, ఎల్.వేణుగోపాల్, ఆర్.ప్రకాష్, ఏ.సునీల్, లక్ష్మణ్, ఏ.ప్రవీణ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు. తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. “జై జాంబవ.. జై మాదిగ” నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. మాదిగ బోనాల ఉత్సవాన్ని విజయవంతం చేసిన కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులకు పలువురు అభినందనలు తెలిపారు.

# మహాదేవ్ పూర్ అంగనివాడి కేంద్రం లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు..



**క్రైమ్ మిర్రర్ కొందుర్గు :-** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కొందుర్గు మండలం మహాదేవ్ పూర్ గ్రామంలో అంగనివాడి టీచర్ పార్వతమ్మ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుంది అని దీని ఉద్యేశం తల్లిపాల ప్రాముఖ్యతపై గ్రామ స్థాయిలోగర్భనీలకు అవగాహన కల్పించి శిశువు పుట్టిన వెంటనే వచ్చే మురుపాలు తొలి టీకా వంటివని, అవి శిశువులో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలియజేశారు. బిడ్డ జననం తర్వాత మొదటి గంటలోనే తల్లిపాలను ప్రారంభించాలని, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని, వాటివల్ల విరేచనాలు, నిమోనియా వంటి ఇన్ఫెక్షన్ల ప్రమాదం తగ్గడంతో పాటు మెదడు ఎదుగుదల, శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే బాలామృతం, గుడ్లు, పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వీటి ద్వారా తల్లి, గర్భంలోని శిశువుకు అవసరమైన పోషకాలు అందుతాయని తెలిపారు.కార్యక్రమానికి ఏ ఎన్ ఎమ్ స్వాతి,అంగని వాడి టీచర్ పార్వతమ్మ,ఆశా యాదమ్మ, స్కూల్ చైర్మెన్ రేనమ్మ,ఆయా అనిత గర్భనీలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.



బడంగ్‌పేట్ సర్కిల్ అల్మాస్‌గూడ పరిధిలోని వైష్ణవి కాలనీలో ఆదివారం జరగనున్న బోనాల పండగను పురస్కరించుకుని కాలనీవాసులు బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరుకావాల్సిందిగా ఉత్సవ ఆహ్వాన పత్రికను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బడంగ్‌పేట్ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి కి అందజేశారు. **(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**



# ఘనంగా కల్లూరి రామచంద్రరెడ్డి రెడ్డి జన్మదిన వేడుకలు

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు08/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మన మండలానికి గతంలో చేసిన సేవలను గుర్తుకు చేసుకుంటే నాయకులు అందరూ కలిసి కేక్ కట్టింగ్ చేసి ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)పట్టణ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రరెడ్డి, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి,కాంభోజు భానుప్రకాష్, కోరే బిక్షపతి, బిఆర్ఎస్వీ జిల్లా కోర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేష్ మాజీ సర్పంచ్ కొల సత్తయ్య, పెండెం పురుషోత్తం,పట్టణ వార్డు సభ్యులు గడ్డం సతీష్, లోడి శ్రీనివాస్, గట్టు విశాల్, నాయకులు నాతి స్వామి, గట్టు శంకర్, బొక్క వెంకట్ రెడ్డి, రంగ సత్యనారాయణ, గుండెగాని సత్తయ్య,పంజాల శ్రీనివాస్, ఎండీ అజ్జిముద్దీన్, లోడి శంకర్, సైదులు, సుధగాని లింగయ్య యువజన నాయకులు నాతి మల్లికార్జున్, యాస మహేందర్ రెడ్డి, దుంప పరుశురాములు, మజ్జిక రాంబాబు, మల్గ క్రాంతి, పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనితకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు 08/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం శనివారం రోజు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనితకి పుట్టినరోజు సందర్బంగా వారికి శుభాకాంక్షలు తెలియచేసిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.వీరితోపాటు జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొప్పుల వెంకట్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగష్టు 08(క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు రాజాపేట పట్టణ కేంద్రం గాంధీ చౌరస్తా దగ్గర కేక్ కట్ చేసి పార్టీ కుటుంబ సభ్యులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్,మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బెడిదే వీరేశం ఎర్ర గోకుల జస్వంత్ కాకళ్ల ఉపేందర్ బూరుగు నర్సి రెడ్డి రాములు నాయక్ లక్ష్మణ నాయక్ చెరుకు కనకయ్య మంత్రాల సుమన్ బొంగోని ఉప్పలయ్య పుల్లయ్య మర్ల నాగరాజు సతయ్య గౌడ్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు కోయ బాలరాజు గంధమల్ల సురేష్ చెలిమెడీ వెంకటేష్ నీల బాలకృష్ణ పంబ కర్ణాకర్ జగదీష్ కట్కూరి రమేష్ సోమలింగం సర్యానారాయన రెడ్డి భోగ హరినాథ్ కరీం దేవుల నాయక్ మోత్కూపల్లి బాలకృష్ణ సీత రాములు లక్ష్మణ్ నాయక్ జావీదు గొల్ల రాజయ్య పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

### ఆటో నుంచి జారిపడి బస్సు కింద పడి మృతి

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, ఆగష్టు 08:** సంగారెడ్డి జిల్లా కంది మండలం రుద్రారం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. పోలీసుల వివరాల ప్రకారం.. అస్సాం రాష్ట్రానికి చెందిన ఒహీదుల్ ఇస్లాం తన భార్య సమీన బేగం (20)తో కలిసి ఉప్పలగడ్డ తాండలో నివాసం ఉంటూ సమీపంలోని ఆల్కబీర్ ఫ్యాక్టరీలో కూలీలుగా పనిచేస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఒహీదుల్ ఇస్లాం, అతని భార్య సమీన బేగం, మరో మహిళ కలిసి పరివార్ ధాబా వద్ద ప్యాసింజర్ ఆటోలో ఇస్నాపూర్ మార్కెట్‌కు బయలుదేరారు. రుద్రారం సమీపంలోని బ్రిడ్జి వద్దకు చేరుకున్న సమయంలో ఆటోలో చివరి సీటులో కూర్చున్న సమీన బేగంకు కళ్లు తిరిగి ఆటో నుంచి రోడ్డుపై పడిపోయినట్లు భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అదే సమయంలో వెనుక నుంచి వస్తున్న బస్సు ఆమెపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రమాదం అనంతరం ఆటో డ్రైవర్ అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. ఘటనపై కంది పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన బస్సు, ఆటో డ్రైవర్లను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతురాలి భర్త పోలీసులను కోరారు.




## యాదవ సంఘం నూతన కమిటీ ఏర్పాటు: బండి సదానందం

**మందమర్రి టౌన్ ఆగస్టు 08 క్రైమ్ మిర్రర్:** యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆదేశం మేరకు అతి త్వరలోనే జిల్లాలో ఉన్నటువంటి అన్ని మున్సిపాలిటీలు మండలాలు గ్రామాలకు సంబంధించిన యాదవ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు అఖిల భారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బండి సదానందం మందమర్రి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి అన్ని మండలాల అధ్యక్షులు మున్సిపల్ టౌన్ ప్రెసిడెంట్ల తో సమావేశం ఏర్పాటు చేసి గతంలో వేసుకున్నటువంటి యాదవ సంఘం జిల్లా మండల కమిటీలను పరిశీలించి అతి త్వరలోనే జిల్లాలో ఉన్నటువంటి అన్ని మున్సిపాలిటీలు మండలాలు గ్రామాలకు సంబంధించిన యాదవ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పిలుపునిచ్చారు. ఈ విషయాన్ని జిల్లాలో ఉన్నటువంటి యాదవులు అందరు గమనించాలని కోరుతూ రాబోవు రోజుల్లో యాదవుల హక్కుల కోసం యాదవుల సమస్యల కోసం గౌరవనీయులైన చెన్నూరు శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామినీ అదేవిధంగా పెద్దపల్లిపార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ నీ కలిసి యాదవ సమస్యలను గురించి తెలపడం జరిగిందని అన్నారు. జిల్లాలోని యాదవ భవనాలు వాటితో పాటు ఏ సమస్యలు ఉన్నగాని వారి దృష్టికి తీసుకెళ్లి జిల్లాలో ఉన్న యాదవులు అందరికీ న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు గంగాధర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు అల్లంల పావన్న యాదవ్, అల్లంల నాగన్న యాదవ్,జన్నారం మండల ప్రెసిడెంట్ బొంతల మల్లేష్ యాదవ్,మందమర్రి టౌన్ ప్రెసిడెంట్ సిలివెరీ గోపాల్,మందమర్రి యూత్ అధ్యక్షులు కత్తెర్ల సంజీవ్, మందమర్రి వైస్ ప్రెసిడెంట్ సందనవేణి సంజీవ్ యాదవ్, రేణి సత్తన్న, అమరగాని ఐలయ్య,పిండి ఐలయ్య,కోట రాజన్న,మద్దూరి రాములు,కోట రాజన్న,కూకట్ల పోషం, నాగనవేణి కృష్ణ, మరియు జిల్లా మండల యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వచ్చి 78 సంవత్సరాలు గడిచిన అభివృద్ధికి ఆమడ దూరంలో దళిత వాడలు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగష్టు 08(క్రైమ్ మిర్రర్):** స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన అభివృద్ధికి ఆమడ దూరంలో దళితులు, దళిత వాడలు ఉన్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు జల్లెల పెంటయ్య, కొండమడుగు నర్సింహ్మలు ఆవేదన వ్యక్తపరిచారు. శనివారం చౌటుప్పల మండల పరిధిలోని మసీదుగూడెం గ్రామంలో దళిత వాడలను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెంటయ్య, నర్సింహలు మాట్లాడుతూ గ్రామంలో దళిత కుటుంబాలు 25 ఉంటే కేవలం ఐదుగురికి మాత్రమే స్లాబ్ ఇండ్లు ఉన్నాయని మిగతా వారికి పెంకలు, రేకుల ఇండ్లు ఉండి ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా ఐదు కుటుంబాలకు సెంటు భూమిలేదని మిగతా కుటుంబాలకు కూడా ఎకరంలోపు భూములు ఉన్నాయని వారందరికీ ప్రభుత్వం ఒక్కొక్కరికి 3 ఎకరాల భూమిని ఇవ్వాలని అన్నారు. దళితవాడలలో మురికి కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఉన్న మురికి కాలువలు కూడా అస్తవ్యస్తంగా ఉండి దోమల బెడదతో, వాసనతో ఆయా ఇండ్లలో ఉండలేకపోతున్నారని వివిధ జబ్బులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా మురికి కాలువల నిర్మాణం చేపట్టాలని సూచించారు. నేటికీ విద్య , వైద్యం, ఉపాధి అందని ద్రాక్ష లాగే మిగిలిందని ప్రభుత్వం దళితులకు, నిరుపేదలకు ఉచిత విద్య , వైద్యం అందించాలని కోరారు. దళితులకు సంబంధించిన సబ్ ప్లాన్ నిధులను, ప్రత్యేక నిధులను కేటాయించి జిల్లా వ్యాప్తంగా అన్ని దళితవాడలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు యాట బాలరాజు, చింతల సుదర్శన్, జిల్లా కమిటీ సభ్యులు మానే సాలయ్య, మండల కమిటీ సభ్యులు సంజీవ రమేష్ గ్రామ ప్రజలు చెక్క లింగస్వామి, రేణుక, శంకర్, నాగమ్మ , సురేష్, నాగలక్ష్మి, బక్క సురేష్, బాబు, సుజాత, రోనయ్య, యాదమ్మ , మల్లయ్య, అండాలు , పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.



